నీటి సమస్య పరిష్కారానికి కృషి

కాలనీల్లో పర్యటిస్తున్న
కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ తదితరులు

నేరేడ్‌మెట్, మార్చి 17: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో వేసవి కాలంలో నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పేర్కొన్నారు. సోమవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్,ఈస్ట్ ఇందిరానెహ్రూనగర్ తదితర ప్రాంతాల్లో స్థానికులతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా పవర్‌బోరుకు సంబంధించిన నీటి సరఫరా ఇబ్బందిగా ఉందని ఆయ కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ 10 నీటి వాల్వ్ వరమ్మతులకు సొంత నిధులు ఇచ్చి మరమ్మతులు చేయిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, పిట్ల నందు, సిద్దిరాములు, బైరు అనిల్ పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రాజీవ్ పార్కులో అధికారులతో పర్యటిస్తున్న కార్పొరేటర్ జె ప్రభుదాస్

మల్లాపూర్, మార్చి 17: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ పార్కులలో స్థానికులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ జే ప్రభుదాస్ అన్నారు.సోమవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్కులో మరమ్మతు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైన జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశామని, చెట్ల చుట్టు ఉన్నటువంటి కొమ్మలు తొలగించి శుభ్రం చేయడంతో పాటు పూర్తిగా పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని, పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ లోకేశ్, ఏఈ లింగారావ్, అశోక్ పాల్గొన్నారు.

రేపు తైబజార్ వేలం

జవహర్‌నగర్, మార్చి 17: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో తైబజార్ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎన్ వసంత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈనెల 19న ఉదయం 11గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో తైబజార్ వేలం వేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల గుర్తింపు పొందిన కాంట్రాక్టర్లు నిర్ణిత సమయానికి వేలంలో పాల్గొనాలని కోరారు.

‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- పలు చోట్ల విద్యార్థులకు పరీక్ష సమగ్రి పంపిణీ
- పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు



నాచారం డివిజన్‌లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి

ఉప్పల్,మార్చి 17: పదో తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలనిఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం నాచారం డివిజన్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 160 మంది మంది పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఇందిరా స్కూల్లో ఎగ్జామ్‌ప్యాడ్, పెన్ను, పెన్సిల్, షార్ప్నర్, రబ్బర్, స్కేల్ అందజేశారు.

శామీర్‌పేట: తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు, మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.దేవరయాంజాల్‌కు చెందిన దాత బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి తండ్రి బర్రెంకబాయి దేవేందర్ రెడ్డి జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి హాల్ టికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కట్ట మీనా కుమారి, మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల నర్సింగరావు గౌడ్, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేశ్, హరికృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు తిరుమలప్రసాద్, ప్రశాంత్‌నాయక్, రమేశ్ చంద్ర, శశిరేఖ, హేమలత, మంజులత, నిర్మల, జ్యోతి,లక్ష్మి,నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: పరీక్ష సామగ్రిని అందజేస్తున్న దాత ప్రశాంత్‌రెడ్డి, ఆర్టిఏ సభ్యుడు జైపాల్‌రెడ్డి

మేడ్చల్ పరీక్షా సామగ్రిని అందజేస్తున్న నాయకులు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు సోమవారం నాయకుడు జాకట ప్రేమ్ దాస్ పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నందారెడ్డి , మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, ప్రేమ్‌దాస్ వంశీధర్ రెడ్డి ,సీహెచ్‌ఈశ్వర్ కూర్మ, గౌలికర్ మహేశ్,జాకట బాబురాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలియాబాద్ సబ్ స్టేషన్‌ను పరిశీలించిన ఏడీఈ

శామీర్‌పేట, మార్చి 17: కరెంట్ కోతలపై 'ఆదివారం ఆగమాగం' పేరుతో 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనంపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. సోమవారం మండలంలోని ఆలియాబాద్‌లో ఉన్న సెక్టార్ సబ్ స్టేషన్‌ను ఏడీఈ అశోక్ రావు, ఏఈ వెంటక నారాయణ సందర్శించారు. సబ్‌స్టేషన్ కరెంట్ పోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఏడీఈ అశోక్ రావు మాట్లాడుతూ ఆలియాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని సంపన్‌బోల్ సబ్‌స్టేషన్ 33కేవీ లైన్‌పై రెండు పక్షులు వాలి మృతి చెందిన కారణంగా ఆలియాబాద్ సబ్ స్టేషన్‌లోని జంపర్(పాంథర్ క్లాంప్) తెగిపోయిందన్నారు. ఈ జంపర్‌లోనే లాల్‌గడీమలకపేట సబ్‌స్టేషన్ 33కేవీ లైన్ కనెక్షన్ ఉందని చెప్పారు. మరమ్మతులు నిర్వహించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎల్‌సీ తీసుకున్నామని తెలిపారు. దీంతో ఆలియాబాద్ సెక్షన్ పరిధిలోని సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ అంతరాయం ఏర్పడిందని చెప్పారు. ప్రజలు, వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం కోసం విద్యుత్ శాఖ ద్వారా మేడ్చల్ డీఈఈ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆయన అన్నారు. ఆలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 40 కిలోమీటర్ల మేర విద్యుత్ లైన్లు ఉండటం వల్ల సమస్యను గుర్తించి, పరిష్కరించడానికి కొంత సమయం పట్టిందని చెప్పారు. విద్యుత్ అంతరాయం, విద్యుత్ సమస్యలపై ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా ఏడీఈ 8332872885, ఆలియాబాద్ ఏఈ 9440813165 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఎంఈవో కార్యాలయం ప్రారంభం

పీర్జాదిగూడ మార్చి 17 : మేడిపల్లి మండలం పరిధిలోని పీర్జాదిగూడ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మండల విద్యాధికారి కార్యాలయాన్ని తాత్కాలికంగా సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని డీసీఈబీ కార్యదర్శి సురేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, బోడుప్పల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, దామోదర్, ఉపాధ్యాయులు, కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు

గాంధీనగర్ బస్తీలో పర్యటించి స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ స్వర్ణ రాజు

కాప్రా, మార్చి 17: గాంధీనగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు అన్నారు సోమవారం డివిజన్ పరిధిలోని గాంధీనగర్లో కార్పొరేటర్ పర్యటించి బస్తీ వాసులను స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గణేశ్ మండపం వద్ద ఉన్న చెడిపోయిన పవర్ బోరు, కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఉన్న పవర్ బోరు రిపేరు, వాటర్ ట్యాంకుల రిపేరు, వీధి కుళాయిల రిపేరు, సీసీ రోడ్ల నిర్మాణం, భూగర్భడ్రైనేజీ కొత్త పైప్ లైన్ ఏర్పాటు, మ్యాన్ హోల్ లపై కవర్లు తదితర సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తానని కార్పొరేటర్ తెలిపారు. వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. నాలుగు రోజులుగా భూగర్భ డ్రైనేజీ మురుగునీరు మాన్ హోల్స్ పైనుంచి పొంగి రోడ్లపై పారుతున్న సమస్యను జలమండలి మేనేజర్ రోహిత్‌కు తెలిపి దానిని శుభ్రం చేయించి పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మల్లారెడ్డి ,పవన్ కుమార్, గాంధీనగర్ యూత్ అధ్యక్షులు జి సత్యనారాయణ, జి లక్ష్మి, అరుణ్,కిరణ్,హరి, మనోజ్, రామచందర్,ద అజయ్ ,విజయ్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల బతుకుల్లో వెలుగు

కేసర, మార్చి 17: ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకుల్లో వెలుగులు నిండుతాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేశ్‌మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద 7వ రోజు ఎమ్మార్పీఎస్ దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు నరేశ్‌ముదిగ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్‌మాదిగ, మండల ఇన్‌చార్జీ బుడిగే జగన్, ఉపాధ్యక్షులు తుడుం శ్రీను వాస్, నేతలు చినింగని సుధాకర్, ఎంకిరాల నర్సింగ్‌రావు, అరవింద్, నాగేశ్, మీసాల భాస్కర్, రవి, పూంద్రు పవన్, అభి, పూంద్రు మహేశ్ పాల్గొన్నారు

కేసరలోని దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేశ్ మాదిగ

కీసరలో రేపు జాబ్‌మేళా

కీసర, మార్చి 17: కీసరలో ఈనెల 19న నిరుద్యోగ యువతీ యువకులకు ప్రముఖ కంపెనీ ఎంఎన్ఎస్ ఎలక్ట్రానిక్ కంపెనీ కొంగరకలన్, తుక్కుగూడ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త తెలిపారు. 10వ తరగతి, ఇంటర్,డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పాస్ ఫెయిల్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15, 000వేల జీతం ఇస్తారని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పిస్తారని, భోజనం, బస్సు సౌకర్యం ఉంటుందని, షిఫ్ట్ అలవెన్స్ రూ 60,ఓటీ చేసిన వారికి డబుల్ వేతనం ఇస్తారని అన్నారు.ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తైబజార్ వేలంలో గందరగోళం

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో
తై బజార్ వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

మేడ్చల్ రూరల్, మార్చి 17: గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన తైబజార్ బహిరంగ వేలంలో గందరగోళం నెలకొంది. బహిరంగ వేలంలో పాల్గొన్న సభ్యులు, ప్రజలు వేలం పాటకు అడ్డు చెబుతూ గతంలోని తైబజార్ డబ్బులను వసూలు చేసిన అనంతరం ఈ సంవత్సర తైబజార్ వేలం వేయాలని డిమాండ్ చేశారు. గత 2023- 24వ సంవత్సరంలో వేలాన్ని శంకర్ అనే వ్యక్తి దక్కించుకుని మున్సిపల్‌కు సుమారు రూ.7.5 లక్షలు చెల్లించాల్సి ఉంది. శంకర్ కాంగ్రెస్ నేత సోదరుడు కావడం వల్లనే అతని వద్ద అధికారులు డబ్బులను వసూలు చేయకుండా తాత్సారం చేస్తున్నారనిఆరోపించారు. ఇంటి పన్నులను ముక్కు పిండి వసూలు చేస్తున్న అధికారులు తై బజార్ గడువు ముగిసిన డబ్బులనువసూలు చేయకపోవడంలో అంతర్యమేంటని ప్రశ్నించారు. పెండింగ్ డబ్బులను వసూలు చేసిన తరువాతనే వేలం వేయాలని బిస్మించుకోగా అధికారులు వారికి నచ్చజెప్పి వసూలు చేస్తామని ఈ సంవత్సర తై బజార్ వేలాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేలంలో దాదాపు 16 మంది పాల్గొనగా మలిగే కిషన్ రూ.21.54 లక్షలకు పాట పాడి తైబజార్‌ను దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ స్వామి, మేనేజర్ (శ్రీనివాస్ గౌడ్, అధికారులు మహిపాల్ రెడ్డి, సత్తయ్య నరసింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ డి.ప్రభాకర్, మాజీ కౌన్సిలర్లు ఎ.జైపాల్ రెడ్డి, ఎ.హే మంత్ రెడ్డి, బేరి బాల రాజు, దొడ్ల మల్లికార్జున్, మాజీ సర్పంచ్‌శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎ.మోహన్ రెడ్డి, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల చేవెళ్ల డిక్లరేషన్ హామీ ఏమైంది?

జవహర్‌నగర్, మార్చి 17: విద్య, సామాజిక వికాసంతోనే ఎస్సీల అభ్యున్నతి సాధ్యమవుతుందని, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన దళితుల చేవెళ్ళ డిక్లరేషన్ హామీ ఏమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్‌ప్లాన్ పథకానికి అత్యధిక నిధులు కేటాయించకుండా నయవంచనకు గురిచేస్తుండటం దుర్మార్గమని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ మండిపడ్డారు. దళితుల జనాభాకు అనుగుణం గా బడ్జెట్‌లో నిధులు కేటాయించిలని కోరు తూ డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని దళిత భవన్‌లో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో బీకే ఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్, నాయకులు సహదేవ్, యాకస్వామి, సుప్రియరెడ్డి, నర్సింహా, యాదగిరి, మల్లేశం, సాయిలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం

మల్లాపూర్, మార్చి 17 : డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 3లో కోటి 20 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్నటువంటి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్ అధికారులకు సూచించారు. డ్రైనేజీ పైపులైన్ల మరమ్మతులు మ్యానుహోల్ చాంబర్ తదితర పనులను యుద్ధప్రాతి పదికన చేపట్టాలని జలమండలి అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ రూప, ఏఈ ప్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, భిక్షపతి, నాయకులు భాస్కర్, భాసిత్ఖాన్, భూషణం శ్రీనివాస్, అంజి,రామాంజి, దీపక్ సింగ్, ఉస్మాన్, రాపోలు శ్రీను, పాల్గొన్నారు.

ఎంఈడీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ పరీక్ష ఫీజును స్వీకరిస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 25లోగా చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 28 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి



కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 17: ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి 73 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కాకుండా మున్సిపాలిటీ, మండల కార్యాలయాలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిష్కరించాలని, జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వాలని జిల్లా అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌వో హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు ఫిర్యాదులు అందాయి. చర్లపల్లి డివిజన్ బి.యన్.రెడ్డి నగర్ రెసిడెన్షియల్ జోన్‌లో అనధికారికంగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ నడుపుతున్నారని, దీనిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికంగా నివసించే ఓ వ్యక్తి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాప్రా సర్వే నెంబర్ 588లో రోడ్డును ఆక్రమించి రూమును, కార్ షెడ్డును , ఫెన్సింగ్‌ను ప్లాట్ నెంబరు 45కు చెందిన వ్యక్తి నిర్మించారని, దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని డీసీ జగన్ ఆదేశించారు.

పోచారం: ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చూపుతూ ప్లాట్లుగా విక్రయిస్తున్న వ్యక్తులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో టి.వేణుకుమార్ ఫిర్యాదు చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని సర్వే నంబర్ 56, 58 లోని ప్రభుత్వ భూమిని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రైవేట్ భూమిగా చూపుతూ ప్లాట్లుగా చేసి విక్రయించి మోసం చేశారని దీనిపై పూర్తి స్థాయి విచారణ చేసి అమాయక ప్రజలను మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వేణుకుమార్ కోరారు.

అధికారులకు కలెక్టర్ ఆదేశం

మేడ్చల్: మండలంలోని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీ మార్చే అవకాశం ఉన్నందున రావల్‌కోల్ కేంద్రంగా కొత్త మున్సిపాలిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ మేడ్చల్ సీపీఎం మండల కార్యదర్శి నరేశ్, గ్రామ కార్యదర్శి కొమురయ్య కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. రావల్‌కోలకు అనుబంధంగా గిరిజన తండాలు ఉన్నాయని, పక్కనే ఘనపూర్, రాజబొల్లారం, రాజబొల్లారం తండా, లేతమామిడి, సైదోనిగడ్డ తండా, సోమారం, ఎల్లంపేట గ్రామాలు, గిరిజన తండాలు, ఖాసీంబాయి తండా, గూడెం గడ్డ తండా, దొంగలుగుట్ట తండాలు ఉన్నాయని తెలిపారు. రావల్‌కోల్ మున్సిపాలిటీ కేంద్రంగా ఏర్పాటు చేస్తే పంచాయతీలు, గిరిజన తండాలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అంతేగా కుండా రావల్‌కోల్‌లో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. జనాభా విషయంలో కూడా రావల్‌కోల్‌పెద్ద పంచాయతీ అని తెలిపారు. అన్ని అర్హతలు రావల్‌కోలు ఉన్న కారణంగా మున్సిపాలిటీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అశోక్, నాయకులు కిష్టప్ప, ఆధ్విక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అప్పులొళ్ల వేధింపులు..చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

జవహర్‌నగర్, మార్చి 17: అప్పులు తీర్చాలని వేధించడంతో మానోవేధనకు గురైన మహిళ చెరువులో దూకి ఓ మహిళ ఆత్మహత్య పాల్పడింది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... దమ్మాయిగూడ సన్‌షైన్ కాలనీలో మోరాలక్ష్మి(60) కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు.

భర్త ఎంవీఎస్ఎన్ ప్రసాద్‌రెడ్డి గతంలోనే మరణించాడు. పెద్దకుమారుడు తిలక్‌రెడ్డి వద్దే లక్ష్మి నివసిస్తూ ఉండేది. కుటుంబసభ్యుల వద్ద కుమారుడు తిలక్‌రెడ్డి అప్పులు చేయడంతో అప్పులు తీర్చాలని లక్ష్మిని వేధింపులకు గురిచేసేవారు. తిలక్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతనికి వచ్చే బీమా డబ్బులు ఇవ్వాలని మోరా వెంకట అప్పారెడ్డి, విజయలక్ష్మి, లక్ష్మిని వేధించేవారు. వేధింపులు భరించలేక సోమవారం నాసిక్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికంగా జవహర్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు.

వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. అప్పులు తీర్చాలని బంధువులు మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేయడంతోనే చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబసభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు దొంగలు అరెస్ట్

నిందితులు నవీన్, సలీం

ఘట్‌కేసర్, మార్చి 17: దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్న ఘటన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఘటకేసర్ క్రైమ్ ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకాం...గత నెల 26న పోలీస్ స్టేషన్ పరిధి మర్రి పల్లిగూడెంలోని దుర్గమ్మ ఆలయంలో హుండీ చోరీజరిగింది. అదే గ్రామానికి చెందిన సోమసాని ఈశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ పుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్మికనగర్‌కు చెందిన పసునూరి నవీన్(20), సంతోశ్, సాయి, గబ్బిపేట కు చెందిన మమ్మద్ సలీం(19)లుగా గుర్తించి పసునూరి నవీన్, మమ్మద్ సలీంలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సాయి, సంతోశ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులు తాగుడుకు, ఇతర అలవాట్లకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్న ట్లు చెప్పారు. నిందితుల వద్ద 2 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుకున్నట్లు పోలీసులు తెలిపారు.

డిగ్రీ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ (రెగ్యులర్), బీబీఏ (బిజినెస్ అనాలటిక్స్), బీబీఏ (రిటైల్ ఆపరేషన్స్), బీబీఏ (లాజిస్టిక్స్), బీబీఏ(ఫ్యాషన్ మేనేజ్‌మెంట్), బీబీఏ (ఫ్యాషన్ డ